నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 315 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 2 ఆదివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల ధర్నా

- ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేష్
- నర్వ మండల తాసిల్దార్ కు వినతి







నారాయణపేట,ఫిబ్రవరి 1, ( నగర నిజం): హమాలి కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటుతోపాటు పేర్లను నమోదు చేయించాలని ఏఐటి యు సి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లాలోని నర్వ మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు హమాలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్వా మండల కేంద్రంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు రేట్లు పెంచేందుకు ప్రభుత్వమే ఆమోదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులు లక్షలు గా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారన్నారు. అట్టి కార్మికులకు పౌరసరఫరాధికారులు ఎన్నిసార్లు తమ సమస్యలు విన్నవించిన ప్రభుత్వాలు పట్టించుకోని దాఖలు లేవన్నారు. మాలి కార్మికులకు రేట్లను ప్రభుత్వమే నిర్ణయించి అంగీకరించాలని అదేవిధంగా లేబర్ కోర్టులను వ్యతిరేకించిన ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో గుణ పాటలు చెప్పాలన్నారు. పనిచేసే హమాలీ కార్మికులకు అంగవైకల్యం మరణించిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తున్నాము. తక్షణమే హమాలి కార్మికులకు గుర్తించి గుర్తింపు కార్డులు ఇన్సూరెన్స్ పింఛన్లు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హమాలి సంఘం కార్మికుల ఆధ్వర్యంలో నర్వ మండల తాసిల్దార్ మల్లారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మండల తాసిల్దార్ మల్లారెడ్డి మాట్లాడుతూ పలు డిమాండ్లను నారాయణపేట జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని, అదేవిధంగా పౌర శాఖ జిల్లా అధికారుల దృష్టి కూడా తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు మన్యం, హమాలి సంఘం సభ్యులు హనుమంతు, కురుమూర్తి, రాజు,కురుమన్న,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ స్తంభానికి ప్రత్యేక పూజలు





నారాయణపేట,ఫిబ్రవరి 1, ( నగర నిజం ): నారాయణపేట జిల్లా మండల కేంద్రంలోని రైచూర్ ప్రధాన రహదారిలో వెలిసిన సరస్వతి దేవి అమ్మవారికి గరుడ స్తంభానికి శనివారం భైరంకొండ గ్రామంలో మరికల్ గ్రామానికి చెందిన శెట్టి వీర బసంత్ కుమార్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన సురిటి చంద్రశేఖర్, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ జనరంజకమైన బడ్జెట్



**నారాయణపేట,ఫిబ్రవరి 1, ( నగర నిజం ):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే వేసే విధంగా ఉందని మరికల్ మండల బిజెపి అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ అన్నారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ 12 లక్షల వరకు టాక్సీ మినహాయింపు, మహిళలకు నూతన పథకాలు, మధ్యతరగతి వారికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కిషన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు నుంచి ఐదు లక్షల వరకు రుణం పెంపు పెంపుతో 7.7 కోట్ల రైతులకు లబ్ధి చేకూరుస్తుంది అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండడానికి ఈ బడ్జెట్ నిదర్శనం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, వెంకటేష్, రాజేష్, నిఖిల్, నరేష్, మహేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.**

## మెదక్ జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు, భరోసా

- షీటీమ్ కంప్లైంట్ కోడ్
- మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.
- ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.
- జిల్లా ఎస్.పి . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.



మెదక్ బ్యూరో/నగర నిజం: మెదక్ షీటీమ్స్ జనవరి నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలుజిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 02 కేసులు నమోదు చేయడం జరిగినది. రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 11 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 18 మంది మొత్తం 29 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.హాట్స్పాట్ 115షీ టీమ్స్ బృందాలు 200 సార్లు హాట్స్పాట్ సందర్శించి 33 అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ మెదక్ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ మత్తు పదార్థాల అనర్దాలపై అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మెదక్ డివిజన్ షీ టీమ్స్ (58) హాట్స్పాట్, (124) సార్లు సందర్శించడం జరిగింది మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తూప్రాన్ డివిజన్ షీ టీమ్స్ (57) హాట్స్పాట్, (76) సార్లు సందర్శించడం జరిగింది, మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ...ఎలాంటి వేధింపులకైన గురయ్యేన మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, 6303923823 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 , లకు ఫోన్ చేసినచో మరియు ( షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ sheteammedakdistrict@gmail.com), (ట్విట్టర్,@Msheteam) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్లల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి మరియు మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది. షీటీమ్ సిబ్బంది లక్ష్మి , రుక్సానా , కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూప, గంగామణి వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు




నారాయణపేట, ఫిబ్రవరి 1, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో కళాశాలలో శనివారం: నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ శ్రీమతి. వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జి గారు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీం మరియు వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు, దాని పరిధి మరియు ప్రయోజనాల పై మక్తల్ టౌన్ లోని సంగం బండ ఇరిగేషన్ క్వార్టర్స్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో మరియు మక్తల్ టౌన్ మార్కెట్ ఆఫ్లోని విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅథితులుగా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చదువు అనే తోటలో ప్రతి బిడ్డ అపూర్వమైన, అమూల్యమైన చిగురించి, వారికి జ్ఞానమనే సూర్యకాంతి, ప్రోత్సాహపు వర్షాన్ని అందించడం మన కర్తవ్యం మరియు.సివిల్, క్రిమినల్,అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, చట్టం ఎలా పని చేస్తుంది చట్టపరమైన హక్కులు, విధులు, నిర్బంధ విద్యా హక్కు చట్టం, బాల కార్మికులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా మొదలైనవి మరియు పిల్లలకు న్యాయ సేవలను అందించడం మరియు రైతు చట్టలు న్యాముర్తులు తెలిపారు.

**• మహిళలపై జరిగే హింసల స్వభావం-రకాలు :**

తదుపరి నేరపూరిత హింసలు : మానభంగాలు, అపహరణలు, హత్యలు, మొదలైనవి. గృహాంతర్గత హింస: వరకట్నం చావులు, భార్యను కొట్టడం, లైంగిక వేధింపులు, భర్తను కోల్పోయిన స్త్రీలను, వయోధిక స్త్రీలను సరిగా చూడకపోవడం మొదలైనవి. సామాజిక హింసలు : అమ్మాయి పుడుతుందని నిర్ధారణ అయితే గర్భంతో ఉన్న స్త్రీని గర్భస్రావం చేయించుకొనమని బలవంతం చేయడం, అమ్మాయిలను ఏడిపించడం, మహిళలను ఆస్తిలో భాగం పంచి ఇవ్వడానికి నిరాకరించడం, అదనపు కట్నం కోసం వేధించడం మొదలైనవి. . స్త్రీలలో విద్యావ్యాప్తి, క్రమంగా ఆర్థిక స్వేచ్ఛ సాధించి సాధికారత దిశగా పయనిస్తున్నప్పటికీ స్త్రీలు హింసకు గురవుతున్నారు. స్త్రీలు శారీరక హింసలకు, అపహరణలకు, మానభంగాలకు, సజీవ దహనాలకు, హత్యలకు బలవుతున్నారు అన్నారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే లక్ష్మిపతి గౌడ్, అడ్వొకేట్స్ దత్తాత్రేయ, సుయప్రకాష్, సురేంద్ర, ఆనంద్, పాసుల నీరజ్ నర్సిములు వారు మాట్లాడుతూ, ఈ లీగల్ సర్వీస్ వ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి లోక్ అదాలత్ సేవలు, న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు/కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక. ఈ లోక్ అదాలత్ అనేది కోర్టుల వెలుపల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం కోసం ఉద్దేశించబడింది . దీనిని ప్రజా న్యాయస్థానం అని కూడా అంటారు. ఇది న్యాయమైన మరియు సంక్లిష్టమైన న్యాయాన్ని అందిస్తుంది. సెక్సువల్ హరస్మెంత్ హ్యూమన్ రైట్స్ ఆక్ట్ 2013, చైల్డ్ ఆక్ట్ ,రైట్ ఎడ్యుకేషన్, ప్రివెన్షన్, ప్రొహిబిషన్ మరియు రిడ్రెస్సల్, మహిళలకు సురక్షితమైన పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు మరియు హోదా మరియు అవకాశాల సమానత్వానికి మహిళల హక్కును గౌరవించే పని వాతావరణాలను ఉపాధ్యాయులకు చిల్డ్రన్స్ రక్షణ కల్పించేందుకు మరియు వాటి నివారణ మరియు పరిష్కారానికి ఒక చట్టం గురించి తెలిపారు . డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య:- మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరించారు జిల్లాలోని బెగ్గింగ్ పిల్లలు, అనాథ పిల్లలు , ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకి రక్షణ అవసరమైన పిల్లలకు అన్ని విధాలుగా అండగా ఉంటామనారు. చైల్డ్ హెల్ప్ లైన్ (1098) జిల్లా సమన్వయకర్త:- నర్సిములు మాట్లాడుతూ పిల్లలు ఎలాంటి సమస్యల్లో ఉన్న మాకు ఫోన్ చేసిన వెంబడే స్పందించి 24/7 అందుబాటులో ఉండి ఇది సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు 24 గంటల ఉచిత అత్యవసర సేవ. సమస్యను దూరం చేస్తామని ఫోన్ చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, భరోసా చిల్డ్రన్స్ కల్పించారు.తదుపరి న్యాయమూర్తులు పాఠశాలోని వసతులను అకస్మాత్తుగా తనకి చేశారు ఆజరు పట్టికను పరిశీలించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను చూసారు ప్రతి ప్రతి విద్యార్థినీ మన సొంత పిల్లలు మాదిరి చూసుకోవాలని , చిల్డ్రన్స్ వాళ్ళ చదువులు చదువుతున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, మరియు పెయింటింగ్ చూసి చిల్డ్రన్స్ ని అభినందించారు. సిబ్బందితో మాట్లాడుతూ స్టూడెంట్స్ కి చదువుతోపాటు అన్ని విధాల ఆట పోటీలు డాన్స్, కరిక్యులర్ యాక్టివిటీస్ ఇతర సంబంధించినవి నేర్పించమని పాఠశాల ప్రిన్సిపాల్ ను , ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి విద్య నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య మరియు నర్సిములు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే లక్ష్మిపతి గౌడ్ , అడ్వొకేట్స్ దత్తాత్రేయ, సుయప్రకాష్, సురేంద్ర, ఆనంద్, పాసుల నీరజ్ నర్సిములు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కే చంద్రకళ మరియు వైస్ ప్రిన్సిపాల్ డెబోర మాక్సిన్ ఉపాధ్యాయులు పోలీస్ అధికారి చారీ మరియు పార లీగల్ వాలంటీర్స్ మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపాధి పునరావాస పథకానికి దరఖాస్తుల పొడిగింపు

- జిల్లా సంక్షేమశాఖ అధికారిణి ఎన్ ఉమాహారతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగర నిజం : వికారాబాద్ జిల్లా దివ్యాంగుల ఉపాధి మరియు పునరావాస పథకానికి దివ్యాంగులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 12- 2025 తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారిణి, ఎన్ ఉమా హారతి తెలియజేశారు.దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల వలె సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయం మరియు అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపారాలను స్థాపించుకొని జీవనోపాధి పొందాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగుల ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశపెట్టబడింది. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా 50,000- సబ్సిడీ తో 2024- 25 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద మన జిల్లాకు 24 యూనిట్లు ద్వారా 12 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగింది. కాబట్టి తేదీ 23-01-2025 నుండి 02 -02-2025 దివ్యాంగుల సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం 12-02-2025 వరకు పొడిగించడం జరిగింది, కావున దివ్యాంగులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, టీజీ . ఓబీఎం ఎం ఎస్ .సి జి జి .గవర్నమెంట్ ఇన్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని ఎన్ ఉమా హారతి ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

**• ఈ పథకం కింద అర్హులు**

**1. కనీసం దివ్యాంగత్వం 40% శాతం పైన ఉండాలి**
**(2.)21 సంవత్సరాలనుండి నుండి 55 ఈ సంవత్సరాల వయసు లోబడి ఉండాలి.**
**(3)ఆదాయపరిమితి. 1.5 లక్షలకు- గ్రామీణ**
**ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు ఉన్నవారు అర్హులు. గతంలో సబ్సిడీ మరియు లోను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేదీ వరకు సబ్సిడీ మంజూరు కాలేని పెండింగ్ దరఖాస్తుదారులు తిరిగి పైన తెలిపిన వెబ్ సైట్ నందు కొత్తగా మరల దరఖాస్తు చేసుకోగలరు. తదుపరి జిల్లా స్థాయిలో సెలెక్ట్ కమిటీ అర్హులైన వికలాంగులను సెలెక్ట్ చేసి మంజూరు చెయ్యటం జరుగుతుంది. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారిని, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎస్ 9 రెండవ అంతస్తు కలెక్టర్ కార్యాలయం వికారాబాద్ లో, అన్ని కార్యాలయ పని వేలళలో సంప్రదించగలరని ఆమె తెలియజేశారు.**

# ఆదాయ పన్ను స్లాబ్ పెంపుపై తపస్ హర్షం



నారాయణపేట,ఫిబ్రవరి 1,( నగర నిజం) :కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆదాయ పన్ను స్లాబ్ రేటు రూ 12 లక్షల కు పెంచడంపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి నరసింహ హర్షం వ్యక్తం చేశారు. మధ్యతరగతి వేతన జీవులకు ఈ నూతన స్లాబ్ రేటు ఎంతో ఆశాజనకంగా ఉందని వాళ్ళు అభిప్రాయపడ్డారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

- ధన్వాడ మండల ఎంఈఓ గాయత్రి



నారాయణపేట ఫిబ్రవరి 1 (నగర నిజం)::ఎస్ఎస్సి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు వారంలో 6 రకాల స్నాక్స్ అమలు పరిచే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మిల్లెట్స్ తో తయారు చేసిన బిస్కెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ గాయత్రి, పాఠశాల హెడ్మాస్టర్ నరసింహ చారి, మండల్ ఎస్ఎస్సి నోడల్ ఆఫీసర్ శంకరయ్య, కిస్టాపూర్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాంచందర్, ఉపాధ్యాయులు సుభాషిని, ఫరీదా సుల్తానా, సురేష్ బాబు, అశోక్, మొదలైన వారు పాల్గొన్నారు.

# రైతులకు ప్రజలకు కరెంట్ కష్టాలు ఉండొద్దు

- 33/11 కె.వి ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు
- విద్యుత్ ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించిన స్పీకర్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగర నిజం: వికారాబాద్ జిల్లా కేంద్రంలో రానున్న వేసవిలో జిల్లా లో నిరంతర విద్యుత్ సరపరాకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారము రానున్న వేసవి లో విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అయన తెలిపారు.జిల్లాలో 3.5 కోట్లతో నిర్మించిన నూతన సుపరింటేన్డెంట్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయాన్ని ప్రాంభించారు.వికారాబాద్ జిల్లా నారాయణ పూర్ గ్రామము లో 2.43 కోట్ల తో 33/11 కే వి ఉపకేంద్రము, మరియు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయము లో 3.13 కోట్ల తో 33/11 కే.వి . ఉపకేంద్రాలకు సంబంధించి శిలా పలాకాలను స్పెకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నారాయణ పూర్ గ్రామము లో ఈ ఉప కేంద్రము ప్రారంభం అయితే త్రీ పేస్ విద్యుత్ తో పాటు గ్రామ రైతులకు ఎలాంటి అంతరాయం కలుగ కుండ ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సరపరా అవుతుందని అయన అన్నారు. జిల్లా కలెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో ప్రారంభం అవుతున్న విద్యుత్ ఉప కేంద్రము ద్వార కార్యాలయాలకు మరియు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయము కలుగ కుండ విద్యుత్ సరపరా ఉంటుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ (రెవెన్యు)లింగ్యా నాయక్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా విద్యుత్ శాఖ సుపరింటేన్డెంట్ ఇంజనీర్ లీలా వతి, డిప్యూటీ ఇంజనీర్లు సంజీవ్, సూర్య, ఎ డి సత్యనారాయణ, కార్యాలయ సిబంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- గ్రంథాలయ మౌలిక సదుపాయాల కోసం కృషి
- ఆధునిక హంగులతో గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుదాం
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం :ఆధునిక హంగులతో నూతన గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుకుందామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. యువత అభ్యర్థన మేరకు గ్రంథాలయంలో అందుబాటులో ఉండే విధంగా రెండు కంప్యూటర్లను సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయ నూతన భవనానికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా సమాచార చిత్రపటాలను గోడలపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సురేష్ బాబుకు కలెక్టర్ సూచించారు. తాను కూడా సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే సమయంలో గ్రంథాలయాల్లోనే అభ్యసించానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు జిల్లా గంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సురేష్ బాబు లు ఉన్నారు.

# రైతుల త్యాగాలు వెలకట్టలేనివి

- ముఖ్యమంత్రి సంకల్పంతో కొడంగల్ అభివృద్ధి
- కొడంగల్ ప్రాంత అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రైతులు ఆదర్శంగా నిలుస్తారు
- పరిశ్రమలు రావడం వల్ల ఉద్యోగ అవకాశాలు
- రైతుల కుటుంబాలలో వెలుగులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణ ప్రక్రియకు సహకరిస్తున్న రైతుల త్యాగం వెలకట్టలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పేందుకు భూసేకరణలో భాగంగా పోలేపల్లికి చెందిన 38 మంది రైతులకు కలెక్టరేట్ లోని విసి హాల్ నందు నష్టపరిహార చెక్కులను అందించి శాలువాలతో రైతులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మీరు ఆదర్శంగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి సంకల్పంతో తమ ప్రాంత అభివృద్ధి చేయాలన్న కల మీ త్యాగాల వల్ల నెరవేర బోతుందని కలెక్టర్ అన్నారు. పరిశ్రమలు రావడం వల్ల తమ కుటుంబాల్లోని పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావడం సాధ్యం కాదని అందువల్ల ఇతర దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నారని ఆయన తెలిపారు. ముందు తరాలకు మన ప్రాంతంలోనే ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, దుద్యాల్ మండలం తహసిల్దార్ కిషన్ లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ ద్వారా బాలకార్మికుల విముక్తి

- బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ విడుతలో జిల్లా వ్యాప్తంగా 151 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలియజేశారు . ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని నారాయణరెడ్డి తెలిపారు .ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 151 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 139 మంది బాలలు ,12 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.151 మందిలో 42(37-బాయ్స్, 05- గర్ల్స్ ) మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారు. 151 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 19 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# నర్వలో తప్పిన ప్రమాదం

- విరిగిన విద్యుత్ స్తంభం



నారాయణపేట,ఫిబ్రవరి 1, (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని నర్వ మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఒక ట్రాక్టర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంకు ముందు ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. దీంతో భారి ప్రమాదం తప్పింది. ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# కేరెల్లి గ్రామ వాసికి పిహెచ్డి

- పి హెచ్ డి రావడం జిల్లాకే గర్వ కారణం
- యువతకు ఆదర్శంగా నిలిచిన రామకృష్ణారెడ్డి
- రామకృష్ణారెడ్డికి అభినందనల వెల్లువ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : కేరెల్లి గ్రామ వాసుకి పి హెచ్ డి పట్టా రావడం జిల్లాకే గర్వకారణం.శ్రీ సత్యసాయి సేవా సమితి,కేరెల్లి కన్వీనర్ శ్రీ కె.రామకృష్ణారెడ్డికి కంప్యూటర్ సైన్స్ ,ఇంజనీరింగ్ విభాగంలో " ఇమేజ్ మైనింగ్ టెక్నిక్‌ల యొక్క భిన్నమైన అవసరం(డైవర్జెంట్ నీసెసిటీ ఆఫ్ ఇమేజ్ మైనింగ్ టెక్నిక్స్ )"అనే అంశంపై భగవంత్ విశ్వవిద్యాలయం, అజ్మీర్, (ఇండియా ) నుండి పి హెచ్ డి పట్టా తీసుకోవడం జరిగింది.గ్రామీణ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయి పి హెచ్ డి పట్టా పొందడం సంతోషకరంగా ఉందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు స్నేహితులు అభినందనలు తెలిపారు.రామకృష్ణ రెడ్డి గైడెన్స్ తో కేరెల్లి గ్రామంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవడం,ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడటం, అదేవిధంగా సత్యసాయి సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెల్లి ప్రధాన కార్యదర్శి ఎం ప్రేమ్ కుమార్, కోశాధికారి కె .వెంకట్రామిరెడ్డిలు అభినందనలు తెలిపారు. రామకృష్ణ రెడ్డి ప్రస్తుతం ఐ ఎఫ్ హెచ్ ఇ , ఐసిఎఫ్ఏఐ దీమెడీ టూ బి ఏ యూనివర్సిటీ , ఫాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , ఏఐ , డీఎస్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# మాదకద్రవ్యాల నిషేధం అమలుకు పగడ్బందీ చర్యలు





నారాయణపేట,ఫిబ్రవరి 1,(నగరనిజం):నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధం అమలుకు పగడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు డి.ఎస్.పి నల్లపు లింగయ్య తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో నమోదైన గంజాయి కేసులే తప్ప కొత్త కేసులేమి లేవని ఆయన చెప్పారు. తమ పోలీసు శాఖ తో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖ, వైద్య శాఖ అధికారులు నిషేధం అమలుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. తమ శాఖ మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టామని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ.. పోలీసు శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాల గురించి తమకు సమాచారం ఇస్తే తమ శాఖ తరఫున వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొని ఆరోగ్య పరంగా సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ 14416 నంబర్ కు ఫోన్ చేసి తెలుపితే మెడికల్ కౌన్సిలింగ్ ఇప్పిస్తామని సౌభాగ్య లక్ష్మి తెలిపారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, రాణి దేవి, ఎక్సైజ్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాన్-గజిటెడ్ వెటర్నేరియన్ అధికారుల సంఘం-2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : వికారాబాద్ జిల్లా తెలంగాణ నాన్-గజిటెడ్ పశువైద్య అధికారుల సంఘం డైరీని జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా"సదానందం చేతులమీదుగా శనివారం 2025 సంవత్సర డైరీని ఆవిష్కరించారు. నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పశువైద్య సేవలు అందించుటలో పారా వెటర్నరీ సిబ్బంది పాత్ర అభినందనీయం అని తెలిపారు. అలాగే గ్రామాలలో రైతులకు మరింత సమర్థవతంగా సేవలు అందించుటకు కృషి చేయాలని సూచించారు. పాడి రైతుల అభివృద్ధికి తమవంతు సహకారం అందించి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు నర్సిములు మాట్లాడుతూ రైతులకు సేవలను అందించుటకు మరియు శాఖకు మంచి పేరు తేవడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సిములు, కార్యదర్శి షేక్ ఇబ్రహీం, ట్రెజరర్ జహంగీర్, సహాయ సంచాలకులు డా. విజయలక్ష్మి, మరియు సత్తయ్య, రహీం, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతాం - డీసీ రవికుమార్

- దుర్గా నగర్ లో ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారుల కొరడా
- రోడ్డు ను ఆక్రమించుకొని పుత్పాత్ లో అక్రమ నిర్మాణాలు
- పుత్పాత్ లో ఆక్రమణ దారుల నుండి అద్దె వసూలు చేస్తున్న పలువురు
- ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేత





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. రోడ్డు పక్కన ఫుత్పాత్ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ చౌరస్తా వద్ద కొందరు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని దర్జాగా అక్రమ నిర్మాణాలను చేపట్టారు. రోడ్డు స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టి దుకాణాలు ఏర్పాటు చేయడంతో దుర్గా నగర్ రూట్ లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారి నుండి కొందరు స్థానికులు దర్జాగా నెల నెలా అద్దె వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు శనివారం నాడు జెసిబి సాయంతో దుర్గా నగర్ చౌరస్తా వద్ద ఆక్రమణలను కూల్చివేశారు. భారీగా పోలీసులను మోహరించి కూల్చివేతలు కొనసాగించారు. అయితే దుర్గా నగర్ చౌరస్తా వద్ద రోడ్డు ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోందని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. అంతేకాకుండా అక్రమ నిర్మాణ దారుల నుండి కొందరు స్థానికులు నెలనెలా అద్దె వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా రోడ్డు స్థలాలను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని డీసీ రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ఎక్కడైనా ఆక్రమణలు జరిగితే తమ దృష్టికి తేవాలని ఆయన ప్రజలకు సూచించారు. మరోవైపు దుర్గా నగర్ చౌరస్తా వద్ద ఫుట్పాత్ స్థలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బుగ్గోనిగూడ, గ్రామంలో అన్నపూర్ణ సామెత విశ్వేశ్వర స్వామి ఆలయం 2వ వార్షికోత్సవం. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్











షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం: నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ సాలయ్య, బుగ్గ నరసింహ, బుగ్గ శ్రావణ్ ఆధ్వర్యంలో కాశీ అన్నపూర్ణ సామెత విశ్వేశ్వర స్వామి దేవాలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నిర్వహించారు. బుగ్గ నరసింహ అన్నదాన కార్యక్రమం నిర్వచించారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ,, మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ బండి మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ సిఎటి మల్రెడ్డి,

## వంగ శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



**నారాయణపేట,ఫిబ్రవరి 1, (నగర నిజం ):శ్రీ శ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో హనుమాన్ వాడ అభయ ఆంజనేయ స్వామి ఆలయ సముదాయం లోని మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మశాలి కులస్థులు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు కర్లీ కృష్ణయ్య గారు మరికల్ టౌన్ ప్రెసిడెంట్ గోరింట్ల వెంకటేశ్వర్లు గారు, గోరంట్ల రాజు, కర్లీ బాలరాజు, కర్లీ నిఖిల్, నీలకంఠంలి అయ్యగారు పాల్గొన్నారు.**

## ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



(ఫిబ్రవరి :1నగర నిజం ప్రతి నిది ):ఖమ్మం సీక్వెల్ క్లబ్ ఎదురుగా పారా నాగేశ్వరరావు గార్డెన్ లో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఇ.వై.గిరి , అధ్యక్షులు దాదె రామారావు , ప్రధాన కార్యదర్శి కార్లపాటి శ్రీనివాస్ , కోశాధికారి యడ్ల లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు పాకలపాటి శ్రీ రాము , సహయ కాదర్శి గడదాసు గోపినాథ్ లు ప్రమాణ స్వీకారం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పెయింటర్ కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆరు పథకాలు అమలు చేయాలి , కార్మిక శాఖలోని సంక్షేమ పథకాల నిధులు త్వరగా విడుదల చేయాలి , భవన నిర్మాణ రంగంలోని అన్ని యూనియన్ల వారికి సమూహ భవనాలు నిర్మించాలి , కార్మిక శాఖలోని భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ పథకాలకు , వయోపరిమితి 60 సంవత్సరాల వరకు వర్తించాలి , పెయింటర్ కార్మికులకు వృత్తి కి సంబంధించిన ఎక్విప్మెంట్స్ (పని ముట్లు) ప్రభుత్వం నుంచి సహాయం చేయాలి , భవన నిర్మాణ కార్మిక శాఖలో ప్రతి ఒక్క కార్మికునికి 60 సంవత్సరాల తరువాత కార్మిక పింఛను ఇవ్వాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . ఈ కార్య క్రమంలో గాంధీ చౌక్ అడ్డా యూనియన్ అధ్యక్షులు పావురాల నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి జంగం. నగేష్ మరియూ కార్పెంటర్ అసోసియేషన్ ప్రెసిడెంటు. వీరబ్రహ్మం , ఉపాధ్యక్షులు పాలడుగు నగేష్ లు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు సన్మానం



(ఫిబ్రవరి :1నగర నిజం ప్రతి నిది ):ఖమ్మం పర్యటనలో భాగంగా శనివారం డాక్టర్ గోపీనాథ్ గృహముకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు లు వచ్చిన సందర్భంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాల తో సన్మానించారు . అనంతరం ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య , ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ గౌరవ అధ్యక్షులు గుడిపూడి కృష్ణ , ఉపాధ్యక్షులు గండమాల ప్రభాకర్ , ప్రధాన కారర్యదర్శి పాలకుర్తి భాస్కర్ , జాయింట్ సెక్రటరీ పణితి రమేష్ బాబు , బుర్రి నర్సింహారావు , కోశాధికారి ముత్తమల ప్రకాష్ , కమిటీ సభ్యులు దుంపల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# -బడ్జెట్‌లో తెలంగాణకు మోడీ ప్రభుత్వం మొండిచేయి - జెల్లపల్లి నరేందర్ మండిపాటు

- రాష్టం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా యా పైసా నిధులు సాధించలేదని విమర్శ



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1(నగరనిజం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేదని ఆయన విమర్శించారు. నిర్మలా సీతారామన్ ప్రతిసారి బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపిస్తున్నారని నరేందర్ దుయ్యబట్టారు. తెలంగాణ ప్రాంతం నుండి ఇటు కిషన్ రెడ్డి, అటు బండి సంజయ్ ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి కూడా రాష్ట్రానికి నిధులు సాధించలేకపోతున్నారని వాపోయారు. బడ్జెట్ లో విభజన హామీల ప్రస్తావన లేదని, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ప్రకటించలేదని, ఐటీఐఆర్ ప్రస్తావనలేదని నరేందర్ విమర్శించారు. అదేవిధంగా ఎన్టీపీసీ 2400 విద్యుత్ ప్లాంటుకు ఎలాంటి కేటాయింపులు చేయలేదని, బయ్యారం ఉక్కు పరిశ్రమను గాలికి వదిలేసారని జెల్లపల్లి నరేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా తలపెట్టిన ఎయిర్ పోర్టుల ప్రస్తావనలేదని, మైనింగ్ యూనివర్సిటీని విస్మరించారని, నిజామాబాద్ పసుపు బోర్డు కు నయా పైసా కేటాయించలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై సవతి ప్రేమమను ప్రదర్శిస్తోందని నరేందర్ ఆరోపించారు.

# సామాన్యుల పాలిట కల్పతరువు కేంద్ర బడ్జెట్

- బిజెపి శాసన సభ పక్షం నేత ఆలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ ఫిబ్రవరి 1 (నగరనిజం న్యూస్ ) కేంద్ర బడ్జెటు సామాన్యుల కలలను సాకారం చేసే అద్భుత బడ్జెట్ అని బిజెపి శాసన సభ పక్షం నేత ఆలేటి మహేశ్వర్ రెడ్డి. అన్నారు... పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ ... ఇది విజనరీ బడ్జెట్ ... దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించే బడ్జెట్ ... ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలబెట్టే బడ్జెట్ ... గ్రామీణ భారతాన్ని ప్రత్యేకించి వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా మరింత పరిపుష్టం చేసే బడ్జెట్ ... సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడం, మహిళా సాధికారతను సాధించడం లక్ష్యాలుగా రూపొందిన బడ్జెటు ఇది ... ఇటు సంక్షేమానికి, అటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం సమతుల బడ్జెటును రూపొందించింది. ఇంత ఉత్తమమైన, ఆదర్శ బడ్జెటును దేశ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు స్వాగతించాలి ... ఈ బడ్జెటు బాగా లేదనే వారు, ఇందులో లోపాలను వెతికే వారంతా దేశాభివృద్ధికి వ్యతిరేకులే ...

మధ్యతరగతి ప్రజలకు కేంద్రం గుడ్ న్యూస్ ... రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్ఎగుమతులపై స్పెషల్ ఫోకస్ ... ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఇల భాగస్వామ్యం ... వచ్చే ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్ల సహాయం ... దేశీయంగా తయారీ పరిశ్రమలకు మద్దతు ... స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యం క్రెడిట్ గ్యారంటీ రూ.ఐదు కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపుసూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ... రూ.10లక్షల విలువైన క్రెడిట్ కార్డులుమొదటి సంవత్సరం 10 లక్షల కార్డులు జారీపట్టణ పేదలు, వర్తకులకు చేయూతవర్తకులకు రూ.30 వేల పరిమితితో క్రెడిట్ కార్డులుఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కింద రూ.2కోట్ల రుణాలుఆరోగ్య రంగంలో కీలక నిర్ణయాలు ... అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు 2025-26లో 200 క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు లబ్ది చేకుర్చుతుందన్నారు.

- **వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత**

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ... గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టించడానికి చర్యలురైతుల ఆదాయాన్ని పెంచడానికి చర్యలు ... భవిష్యత్తు ఆహార భద్రత కోసం రెండో జన్యు బ్యాంకు ఏర్పాటు ... వంద జిల్లాలను ఎంపిక చేసి వ్యవసాయంలో అధునాతన పద్ధతులను అమలుచేస్తా మన్నారు.రైతుల నుంచి నేరుగా పప్పు ధాన్యలు సేకరణ ... పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ... కంది, మినుమల వంటి పప్పు ధాన్యాల పంటలను కొనుగోలు చేయనున్న కేంద్రం ... పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం ... పత్తి రైతులకు మేలు చేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్ ... యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి కొత్త ఫ్యాక్టరీలు ... కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.మూడు లక్షల నుంచి రూ.ఐదు లక్షలకు పెంపు .... 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ...దేశంలో వెనకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ... గోడౌన్లు, ఇరిగేషన్, రుణ సౌకర్యాల కల్పన ... 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకుర్చుతున్దన్నారు.జ్ఞాన భారత మిషన్ ఏర్పాటు ... ఐఐటి విద్యార్థులకు రూ.పది వేల కోట్ల స్కాలర్ షిపులు ...అభినందనీయమన్నారు

## -అయోధ్య రామ మందిరంను దర్శించుకున్న- కోవూరి సత్యనారాయణ గౌడ్



అయోధ్య ఫిబ్రవరి 1 (నగరనిజం న్యూస్ )ఉత్తర ప్రదేశ్, అయోధ్య రామ జన్మభూమి లో అయోధ్య రామ మందిరమును బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు బసగళ్ల రాములు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం నాయకులు మెదక్ రవీందర్ గౌడ్, మాణిక్యం గౌడ్ మరియు సినీ పరిశ్రమ అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్ గౌడ్. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని దర్శించుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఉత్సాహాన్ని వ్యక్తం ఇది భారతదేశంలోనే చరిత్ర కలిగినటువంటి రాముని నిలయానికి నిదర్శనమని తెలియజేశారు, అదేవిధంగా ఇక్కడకు ప్రతిరోజు లక్షల్లో భక్తులు రావడం శ్రీరాముని భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం

- పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు
- నారాయణపేటజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట, ఫిబ్రవరి 1,( నగర నిజం) :శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన నర్వ మండల తాసిల్దార్





**నారాయణపేట,ఫిబ్రవరి 1, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని నర్వ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ మధ్యాహ్న భోజనం నర్వ మండల తాసిల్దార్ మల్లారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో ఉపయోగిస్తున్న బియ్యాన్ని కూడా ఆయన పరిశీలించారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# డాక్టర్ రినిఅన్వేషి ఎస్పీకి ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం

- పరిశోధన జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ లో ఉత్తమ ప్రతిభావంతురాలుగా గుర్తింపు




హైదరాబాద్ ఫిబ్రవరి 1 (నగరనిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన అభివృద్ధి లక్ష్యాలను సాధించే క్రమంలో మీడియా పోషిస్తున్న కీలక పాత్ర పై సంచలనాత్మక ,విశిష్ట పరిశోధనలు చేసిన రీసర్చ్ స్కాలర్ డాక్టర్ రిని అన్వేషి ఎస్పీ కి ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సన్మానించి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం సమగ్ర భవిష్యత్తు పెంపొందించడం స్థిరమైన అభివృద్ధి విధాన అమలుకు మీడియా ఎల సమర్థవంతంగా దోహదపడుతుందనే దానిపై నిరంతర అధ్యాయనం చేసిన డాక్టర్ విని అన్వేష్ ఎస్ పి కి యూనివర్సిటీ అరుదైన సత్కారం ఇచ్చి గౌరవించారు . నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ పనితీరు, మీడియా కీలక పాత్ర పై ఎన్నో పరిశోధనలు, ఎన్నో సలహాలతో కూడిన విశ్లేషణలు అందించిన రిసేర్చ్ స్కాలర్ డాక్టర్ విని అన్వేష్ ఎస్ పి ని ఉస్మానియా యూనివర్సిటీ ప్రముఖులు ఆమెను అభినందించి మరిన్ని ఉన్నత సేవలందించాలని వారు పేర్కొన్నారు పరిశోధన జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ లో ఉత్తమ ప్రతిభావంతురాలుగా గుర్తింపు పొందిన అమే ప్రొపెసర్ కె నరేందర్ పర్యవేక్షణలో ఎంఎపిహెచ్ డి చేశారు మాస్ కమ్యూనికేషన్ లో పీజీ చేసిన రీని అన్వెషి యూజీసీ నేట్ సాధించారు

# నార్సింగి రోడ్డు ప్రమాదంలో కామినేని డాక్టర్ మృతి

- తీవ్రంగా గాయపడ్డ మరో డాక్టర్ భూమిక
- జన్వాడ లో శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఖానాపూర్ వద్ద డివైడర్ ను ఢీకొట్టిన కారు









రాజేంద్రనగర్, ఫిబ్రవరి 1(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కామినేని ఆసుపత్రికి చెందిన ఓ వైద్యుడు దుర్మరణం చెందగా మరో వైద్యురాలు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడు కామినేని ఆసుపత్రి కి చెందిన డాక్టర్ జశ్వంత్(24) గా పోలీసులు గుర్తించారు.జన్వాడ లో జరిగిన ఓ శు భకార్యంలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు నార్సింగి పోలీసులు ప్రకటించారు. నార్సింగి సీఐ హరికిషన్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాచుపల్లి ప్రాంతానికి చెందిన జశ్వంత్, ఎల్బీనగర్ లో నివాసముండే డాక్టర్ భూమిక హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్స్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు వైద్యులు కలిసి టీఎస్ 02, ఈఎక్స్ 5656 నంబరు గల ఈకో స్పోర్ట్స్ కారు లో శుక్రవారం నాడు శంకర్ పల్లి పరిధిలోని జన్వాడలో జరిగిన ఓ వివాహ వేడుక వెళ్లారు. ఈ మేరకు శుభకార్యం ముగించుకొని శనివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో జన్వాడ నుండి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు. అయితే నార్సింగి సమీపం లోని ఖానాపూర్ వద్దకు రాగానే వీరి కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ జశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా మరో డాక్టర్ భూమికకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె తలకు బలమైన గాయం కావడంతో అపస్మారస్థితిలో వెళ్లిపోయినట్లు సీఐ హరికిషన్ రెడ్డి తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన నార్సింగి పోలీసులు.... తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ భూమికను చికిత్స కోసం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ప్రమాదంలో మృతి చెందిన డాక్టర్ జశ్వంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం నేపథ్యంలో కారు గుర్తుపట్టడానికి వీలులేని రీతిలో పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది.మితిమీరిన వేగం కారణంగానే ఈరోజు ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నట్లు సీఐ హరికిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు



(నగరనిజం ప్రతినిదిఖమ్మం ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో భక్త రామదాసు 392 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యువత పాల్గొని భక్త రామదాసు గారి విగ్రహానికి పూలమాలవేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు జెర్రిపోతుల అంజనీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామదాసు ఎన్నో కష్టాలకు ఓర్చి భద్రాచలం లో రాముడికి ఆలయం నిర్మించాడన్నారు.ఆయన నడయాడిన నేలమీద జన్మించడం పూర్వజన్మ సుకృతం అని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సోమన బోయిన సాయి నవీన్,నవిలి వీరబాబు,మాదాసు ఆదం ,%ంన% సొందు,కామర్లపూడి అయ్యప్ప,మందడపు పృథ్వి,రాచకొండ అయ్యప్ప, జెర్రిపోతుల బాబి,పగిళ్ల సాయి,గుడెల్లి చంద్రకాంత్,గుడెల్లి నాని,వేముల సాయి,వేముల ధనమూర్తి,బండి గోపి,పగిడి కత్తుల రఘు తదితరులు పాల్గొన్నారు..

# యాంకర్‌గా మోహన్ గాంధీ చేస్తున్న సేవలు అభినందనీయం



హైదరాబాద్ ఫిబ్రవరి 1 (నగరనిజం న్యూస్ )గత 30 సంవత్సరాలుగా ఎన్నో వేల సభలకు అధ్యక్షత వహించి యాంకరింగ్ చేస్తూ కళా రంగానికి సేవ చేస్తూ, మోహన్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న మోహన్ గాంధీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డుతో సత్కరించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ కోరారు. మోహన్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు మోహన్ గాంధీ మిత్ర బృందం ఆధ్వర్యంలో అబిడ్స్ సూర్య లోక కాంప్లెక్స్ లోని పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు మోహన్ గాంధీ మాట్లాడుతూ ఇంతకాలం కళా రంగానికి సేవ చేశారని ముందు ముందు కళా రంగంతో పాటు ప్రజాసేవలో కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్ గాంధీ అభిమానులు,వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇది జనాకర్షణ బడ్జెట్ బిజెపి నాయకులు నల్లాజయశంకర్ గౌడ్



కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 1, (నగర నిజం ): పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అని కుత్బుల్లాపూర్ బిజెపి నాయకులు నల్ల జయశంకర్ గౌడ్ తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి ఎదగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు టాక్స్ ల చెల్లింపు విషయంలో వేతన జీవులకు ఊరట నిచ్చే నిర్ణయమని తీసుకున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ప్రజలకు అనుకూలమైన బడ్జెట్



- చింతల్ డివిజన్ బిజెపి కాంటెస్టెంట్ కార్పోరేటర్ రాజా సదానందం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1, (నగర నిజం ): పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ప్రజలు స్వాగతిస్తున్నారని చింతల్ డివిజన్ బిజెపి కాంటెస్టెంట్ కార్పోరేటర్ రాజా సదానందం అన్నారు టాక్స్ ల విషయంలో మధ్యతరగతి కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు ఇప్పటి వరకు కేంద్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2025-26.ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీతారామన్.బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు.రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు.పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు.బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత.ప్రధానమంత్రి ధన్‌ధాన్య యోజన ప్రకటించిన నిర్మల.ధన్‌ధాన్య యోజనతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి.దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం.గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పన.పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం.కంది, మినుములు, మసూర్ పప్పు కొనుగోలుకు నిర్ణయం.పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం. ప్రవేశపెట్టడం సంతోషకరంగా ఉందని తెలిపారు

# ఘనంగా తలారి లక్ష్మయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవం




నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 1: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయం లో వాటర్ సప్లైమెన్ గా విధులు నిర్వహించిన తలారి లక్ష్మయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాండూర్ మున్సిపల్ అధికారులు, కార్మికులు, శ్రేయోభిలాషులు, ఆయన అభిమానులు లక్ష్మయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి ఆ దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొట్లపల్లి రాములు, లొంక నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం

- ప్రభుత్వ ఉద్యోగులలో కూడా వీడని కుల వివక్ష
- శిలాఫలకంపై దళిత ఉద్యోగి పేరు తొలగించిన పై అధికారులు








వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : ప్రభుత్వ ఉద్యోగులలో కూడా వీడని కుల వివక్ష.వికారాబాద్ జిల్లా, ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చనీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ పుణ్యంతో ఉద్యోగాలు పొంది ఆఫీస్‌లో నుండి ఫోటో తీసేస్తారా?

- అంబేద్కర్ ఫోటోను తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన అధికారిని సస్పెండ్ చేయాలి
- దళిత ఉద్యోగి విద్యుత్ డిఈ కి అవమానం
- శిలాఫలకంలో దళిత ఉద్యోగి పేరు తొలగించి మానించిన స్ఈ లీలావతిపై చర్యలు తీసుకోవాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి మల్కయ్య




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 నగరనిజం : అంబేద్కర్ పుణ్యంతో ఉద్యోగాలు పొంది ఆఫీసులో నుండి ఆయన ఫోటోనే తీసేస్తారా అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య మండిపడ్డారు. జిల్లా అధికారి విద్యుత్ డిఈ సంజీవిని,అవమానించి,అంబేద్కర్ ఫోటో ఆఫీస్ లో నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన ఎస్ఈ లీలావతిని సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మల్కయ్య మాట్లాడుతూ విద్యుత్ జిల్లా కార్యాలయంలో దళిత జిల్లా అధికారి డిఈ సంజీవని పై ఎస్ ఇ లీలావతి అవమాన పరిచి,అంబేద్కర్ ఫోటో తొలగించాలని బెదిరించి నూతన భవనం ప్రారంభంలో భాగంగా శిలపలకం లో కూడ అధికారి పేరు రాయకుండా అవమానించిన ఎస్ ఈ లీలావతిని సస్పెండ్ చేయాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు.ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యన ప్రజలందరికి ఉద్యోగాలు వస్తే అయన ఫోటో ను తొలగించడం అనేది సభ్య సమాజం తల దించుకోవాల్సి వస్తుంది.ఇటువంటి ఘటనలు ప్రతి డిపార్ట్మెంట్ లలో అధికారులు అవమానంకు గురవుతున్నారన్నారు. స్వాతంత్ర వచ్చి 76 ఏండ్లు కావొస్తున్న ప్రభుత్వ కార్యాలయాలలో అవమానాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇటువంటి ఘటన లు జరుగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,లేనిచో కేవీపీస్ ఆధ్వర్యంలో అధికారులని ఐక్యం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE




# మరికల్ క్రీడాకారుడు బాల్ రాజు మృతి

నారాయణపేట,ఫిబ్రవరి 1, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన క్రీడాకారుడు బాలరాజ్(36) శనివారం రాత్రి హైదరాబాదులోని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత పది రోజులు కిందట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని చికిత్స నిమిత్తం హైదరాబాదులోని చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇట్టి విషయంపై బాలరాజ్ కుటుంబ సభ్యులు మరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ



మెదక్ బ్యూరో, ఫిబ్రవరి–01: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ , మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ



- ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్ బ్యూరో /నగర నిజం,01 ఫిబ్రవరి–2025సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు . ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలసందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రజలందరూ రేపు కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

# మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి : కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో/ నగర నిజం,01 ఫిబ్రవరి–2025. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతను విస్మరించిన కేంద్ర బడ్జెట్ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ

కొల్లాపూర్ ఫిబ్రవరి 1 (నగరనిజం ప్రతినిది ఎర్రం నాగేంద్రం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక అసమానతలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ అన్నారు. కేంద్ర బడ్జెట్దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత, అణగారిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందని అన్నారు.దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం పై బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా నిరుద్యోగం అనే పదాన్ని ప్రస్తావించలేదు. ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతను పరిష్కారించడానికి బదులు బడ్జెట్ దానిని మరింత తీవ్రతరం చేస్తుంది. యువతలో ఉపాధి సంక్షోభాన్ని పరిష్కారించడానికి నైపుణ్యాభివృద్ధికి సరియైన కేటాయింపులు లేవు.కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు అనూకులంగా ఉందని, ప్రజల సంక్షేమం కంటే కార్పోరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. అధికారికంగా ఉపాధిలో 25 ఏళ్లలోపు యువత నిష్పత్తి 2018–2019 లో 68.9% నుండి 2023–2024 లో 50.2% కి పడిపోయింది. ఈ ప్రమాదకరమైన ధోరణిని తిప్పికొట్టే బదులు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఉపాధి కల్పనను విస్మరిస్తుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విభజన హామీలకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మరోసారి మోసం చేసిందని అన్నారు. రాష్ట్రం నుండి 8మంది బిజెపి ఎంపి లు ఉన్నా రాష్ట్రానికి జిరో నిధులు తీసుకొచ్చారని అన్నారు. యువతను విస్మరించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న అన్నారం యువత



కొల్లాపూర్ ఫిబ్రవరి 1 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో అన్నారం తాండా బ్యాచ్ 2003 – 2004 పూర్వ విద్యార్థులు శనివారం ప్రభుత్వ డిఎస్టి అన్నారం తండా పాఠశాలకు ఆట సామాగ్రి, చార్ట్స్, డ్రమ్స్, ఆటవస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ వితరణలో రాజు నాయక్, రవి నాయక్ రాంబాబు నాయక్, పాండు నాయక్, పాపియ నాయక్, చందు నాయక్ తదితర పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహకారం చేసుకొని పాఠశాలకు ఆర్ట్, డ్రమ్స్ తదితర వస్తువులు వితరణ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శం అని , పూర్వ విద్యార్థులను అభినందించారు. అనంతరం హెచ్ ఎం బిచ్చయ్య నాయక్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరిలో సేవభావం పెరగాలని ప్రధానోపాధ్యాయులు బిచ్చయ్య నాయక్, టీచర్ చెన్నమ్మ, ఈ సందర్భంగా గ్రామ యువకులకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఏల్లేష్
- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మానిపాటి గణేష్ కు రూ.60 వేలు, చీమల శివకు రూ.14 వేలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేశ్ మాట్లాడుతూ...ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయని ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో కవరేజ్ లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అభాగ్యుల పాలిట ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ అన్నారు. కాబట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్, యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, సురేష్, రాజు గౌడ్, ప్రవీణ్, కృష్ణ, రమణారెడ్డి, నర్సింహ, బుగ్గరాములు, బాలరాజ్, శ్రీకాంత్, యాదయ్య, రఫిక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

- ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి
- అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చేపట్టాలి
- అధికారులకు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 ( నగరనిజం ) :మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యానాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆవేదన ప్రపంచానికి చాటేందుకు

- లక్ష డప్పులు - వేల గొంతుల మహా ప్రదర్శన
- మాదిగల సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు, జేఏసీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్
- మాదిగల సాంస్కృతిక ప్రదర్శనకు మూడు వేల డప్పులు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 ( నగరనిజం ) : ఎస్సీ వర్గీకరణ అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై మాదిగల ఆవేదన ప్రపంచానికి చాటెందుకే లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాదిగ జేఏసీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ నెల 7న హైదరాబాద్ లో చేపట్టిన మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేసేందుకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోకి కొంగరకలాన్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోసుపల్లి ప్రతాప్ హాజరై మాట్లాడుతూ...మాదిగల న్యాయమైన పోరాటానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యంపైనిరసనగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నగరంలో లక్ష డబ్బులు వేల గొంతులతో భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలువాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి మూడు వేల డప్పులతో బయలుదేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాదిగ సోదరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గూడూరు వెంకటేష్, జోగు అమరేందర్, బోసుపల్లి అరుణ్ కుమార్, గోపగళ్ల కృపాకర్, శ్రీహరి, నర్సగల్ల ప్రవీణ్, రామగల్ల శ్రీనివాస్, లింగళ్ళ మహేందర్, గోపగళ్ల రంజిత్, వెంకటేష్, ప్రశాంత్, ప్రేమ్, రుదీర్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలి

- మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించాలి
- మంత్రి పదవి కేటాయిస్తే.. జిల్లా మరింత అభివృద్ధి చెందుతుంది
- మంత్రి వర్గంలోకి తీసుకోని జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- 15 ఏళ్లుగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్న మల్ రెడ్డి రంగారెడ్డి
- అధిష్ఠానికి ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్ డిమాండ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి ,1,(నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్ కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనక పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధికి ఏ మాత్రం నోచుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఇబ్రహీంపట్నంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించాలని వారు అధిష్ఠానాన్ని కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అత్యధిక మెజారిటీతో మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రి పదవి కేటాహిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా మంత్రివర్గంలో చోటు దక్కితుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. మంత్రి పదవి కేటాయిస్తే స్థానిక సంస్థల్లో మంచి పట్టు ఉంటుందన్నారు. మల్ రెడ్డికి తప్పకుండా మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 (నగరనిజం) : ఆలయాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు కురిమిద్ద మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని కురిమిద్ద గ్రామంలో శ్రీ సత్యనారయణ స్వామి దేవాలయ నిర్మాణానికి ఆయన రూ. 2,00,116 భారీ విరాళం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సందర్భంగా బందే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. విరాళాలు రాసిన ప్రతి ఒక్కరూ సకాలంలో అందించి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు బందే రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బందే మహేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దండే నర్సింహా, మాజీ వార్డు సభ్యులు పంది సుజాత అంజి, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల బడ్జెట్ కాదు.. పెట్టుబడిదారుల బడ్జెట్

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 (నగరనిజం) : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని, పెట్టుబడిదారుల బడ్జెట్, కార్పోరేట్లకు అనుకూలంగా ఉన్న బడ్జెట్ అని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది పూర్తిగా బడా కార్పొరేట్ల ప్రయోజాలను కాపాడే విధంగా ఈ బడ్జెట్ గా ఉన్నదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులుకేటాయించారన్నారు. 50,65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపిందన్నారు. ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని ఆరోపించారు. గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో 2,4 కోట్లకు కుదించిందన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపిందన్నారు. తాగునీటి ప్రాజెక్టుల ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. ఇది పెట్రోల్, డిజిల్, సుంకాలను పెంచేలా బడ్జెట్ ఉందని ఆరోపించారు. ముఖ్యంగా పేదల దగ్గర అత్యధికంగా వసూలు చేసిన జిఎస్టి బిల్లులు దోచి కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అదే సందర్భంగా నిరుద్యోగుల సమస్య పరిష్కరించే విధంగా, ధరలు నియంత్రించే విధంగా ఈ బడ్జెట్ లేదన్నారు. దీనితోపాటు ఉపాధి హామీ పథకానికి నిధులు పెద్దగా పెంచలేదన్నారు. రైతులకు ఉపయోగపడే కనీస మద్దతు ఊసే లేదన్నారు. దళితులు, గిరిజనులు రక్షణ లేని బడ్జెట్ గా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సంపద సృష్టికి మూలమైన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ లేని బడ్జెట్ గా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన జి.కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా వుండి కూడా రంగారెడ్డి జిల్లాకు నిధులు రాబట్టడంలో ఘోరంగా విఫలం అయ్యారని అన్నారు.

# కేంద్ర బడ్జెట్ అమోఘం కందాల బల్దేవ్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 ( నగరనిజం ) : కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.50.56 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో అమోఘమని, ఇది వికసిత భారత్ నిర్మించే బడ్జెట్ అని బీజేపీ రాష్ట్ర నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఈ బడ్జెట్ లెక్కల పద్దుమాత్రమే కాదని ప్రధాని నరేంద్రమోడీ దర్శనికతకు, స్వావలంబనకు, వృద్ధికి నిరదర్శనమన్నారు. యువతకు సాధికారత కల్పించడంతో పాటు స్టార్టప్లకు ప్రోత్సాహం వరకు అలాగే మౌళిక సదుపాయాల నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందన్నారు. మధ్యతరగతి ప్రజలకు,ఉద్యోగులకు రూ.12 లక్షల ఆదాయంపై పన్నురద్దు చేయడం సంతోషదాయకమని, సాహసోపేతమైన, సమ్మిళిత, భవిశ్యత్ కు బంగారుబాట పరిచేలా బడ్జెట్ రూపొందిచిన ప్రధాని నరేంద్రమోడీకీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 2025 - 26 కు గానూ రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్లు బడ్జెట్ సెషన్ లో ప్రకటించడం హర్షణీయం అన్నారు.

# సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి






- శాస్త్రీయ విజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలి
- విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అంత్యత అవసరం
- సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ లు దోహదం
- బ్లూ బెల్స్ స్కూల్ ప్రిన్సిపల్ మాధవి రాంబాబు
- విద్యార్థులు ప్రయోగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- విజ్ఞాన ప్రదర్శనలతోనే విద్యార్థుల మేధస్సు పెంపొందుతుంది
- తూర్కయంజాల్ బ్లూ బెల్స్ స్కూల్ లో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు
- చుపురులను విశేషంగా ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు
- సైన్స్ ఫెయిర్ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1 (నగరనిజం) : సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని బ్లూ బెల్స్ స్కూల్ ప్రిన్సిపల్ మాధవి రాంబాబు సూచించారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. శనివారం తుర్కయంజాల్ లోని బ్లూ బెల్స్ స్కూల్ లో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులు వారి వారి మేధస్సుకు తగ్గట్టుగా విజ్ఞాన ప్రదర్శనలు చేశారు. విద్యార్థులు చేసిన వివిధ సైన్స్ ప్రయోగాలను స్కూల్ ప్రిన్సిపల్ మాధవి రాంబాబు దగ్గరుండి పరిశీలించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ... విద్యార్థులే రేపటి పౌరులని, చిన్నతనం నుంచి చదువుతో పాటు సమాజం,శాస్త్రీయంపై అవగాహన కలిగి ఉండాలి సూచించారు. ఒక లక్ష్యంతో ఏర్పాటు చేసిన పాఠశాలను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సైన్స్ చదవడం వల్ల మేదోశక్తి పెరుగుతుందన్నారు. దేశం అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి మానవుడు సాధించిన విజ్ఞానమేనని అన్నారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విజ్ఞానంలో ముందుండాలన్నారు. విజ్ఞానం, వైజ్ఞానిక, సాంకేతిక సామర్థ్యం ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యకం అని విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరారు. విద్యార్థులు చదువులలో ముందుంటూ బాల్యం నుంచే ప్రయోగాలు ప్రారంభిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనలతోనే విద్యార్థుల మేధస్సు పెంపొందుతుందని అన్నారు. విద్యార్థి దశ నుండే విజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. మూఢ నమ్మకాలు పారద్రోలాడానికి సైన్స్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ పరిజ్ఞానం ప్రకృతిలో జరిగే వివిధ మార్పులు, వాటి పరిణామాల గురించి తెలియజేస్తుందని తెలిపారు. సైన్స్ పరిజ్ఞానం విద్యార్థులకు భవిష్యత్తును చక్కదిద్దుతుందన్నారు. సైన్స్ పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యమని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు నిర్వహించడం వల్ల విద్యార్థుల మేదోశక్తి లభిస్తుందన్నారు. విద్యార్థులకు మరింత జ్ఞానం పెరుగుతుందని, భవిష్యత్తులో విద్యార్థులు మేదో సంపన్నులు కావడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే విజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాఠశాలలో అన్ని రకాల శిక్షణలు ఇస్తున్నట్లు వివరించారు. విద్యార్థులను అన్ని రంగాల్లోను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు విజ్ఞానంలో ముందుండాలన్నారు. వైజ్ఞానిక, సాంకేతిక ప్రపంచంలో నిమగ్నమైన చిన్నారులందరినీ అభినందించారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటుతూ వాహనాల ప్రమాదాలను నివారించే టెక్నాలజీ, ఆహార అలవాట్లను చెపుతూ సాగిన ప్రదర్శన చూపరులను అమితంగా ఆకర్షించింది. అనంతరం నూతన ఆలోచనలతో ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను, సహకరించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో బ్లూ బెల్స్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## సరిత క్లినిక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మనసురాబాద్/నగర నిజం : మనసురాబాద్ అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న సరిత క్లినిక్స్ ఆధ్వర్యంలో మనసురాబాద్ లోని ఆదిత్య నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి ఈ క్యాంపును ప్రారంభించారు. అందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సరిత క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఈ క్యాంపుకు విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ క్యాంపులో 50% డిస్కౌంట్ తో అన్ని రకాలైన టెస్ట్ లను నిర్వహించామని అన్నారు. దాదాపుగా 300 మందికి పైగా ఈ క్యాంపును వినియోగించుకున్నట్లు తెలిపారు. అలాగే మా క్లినిక్ లో అనుభవం గల డాక్టర్ల చేత గైనిక్, డయాబెటిక్, జనరల్ వైద్య సేవలు అందుబాటు ఫీజుతో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా ఆసక్తి గల వారు ఈ ఎల్బీనగర్ పరిధిలోపు ఉచిత వైద్య శిబిరం మీ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలనుకుంటే **9989304204, 9642633733, 9052144143 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.**

## నాగోల్ బస్ స్టాప్ దగ్గర స్వచ్ఛమైన మిఠాయిలను విక్రయిస్తున్న రాఘవేంద్ర రెడ్డి స్వీట్ హౌస్







నాగోల్/నగర నిజం : నాగోల్ బస్ స్టాప్ దగ్గర పాత రిలయన్స్ ఫ్రెష్ పక్కన ప్రొప్రైటర్ రామకృష్ణ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటుచేసిన రాఘవేంద్ర రెడ్డి స్వీట్ హౌస్ తమ రుచులతో అనతి కాలంలోనే విశేష ప్రజా ఆదరణ పొందుతుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రామకృష్ణ మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన స్వీట్లు సుచి శుభ్రతతో అందుబాటు ధరల్లో మంచి రుచితో లభిస్తాయని తెలిపారు. అయితే ఆర్డర్ చేస్తే నెయ్యితో అలాగే నూనెతో కూడా వంటకాలను తయారుచేసి ఇస్తామని తెలిపారు. స్వీట్సే కాకుండా మావద్ద కారలు, చెక్కిలు, పల్లి చెక్కి, నూల చెక్కి, పల్లిపట్టి, గవ్వలు, జంతికలు, చెకోడీలు, చిప్స్, సమోసా, కూల్డ్రింక్స్, డ్రై ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్ హల్వా, ఫ్రెష్ గా లభిస్తాయని అన్నారు. పార్టీ ఆర్డర్లు కూడా తీసుకుంటామని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు **9618027634 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఘనంగా వనస్థలిపురం శ్రీ చైతన్య స్కూల్ వార్షికోత్సవం






వనస్థలిపురం/నగరనిజం : వనస్థలిపురం శ్రీ చైతన్య స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం ఎం.ఈ రెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..ఎంతోమంది విద్యార్థులను శ్రీ చైతన్య స్కూల్ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆహ్లాదంగా గడిపారు.వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ జి నాగేంద్రబాబు, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఐఐసిటి శ్రీధర్, డాక్టర్ అఖిల్ దేవస్థానం, ఏజీఎం సతీష్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టలక్ష్మి దేవాలయం 22వ వార్షిక త్రయాహ్నిక బ్రహ్మోత్సవాలు




వనస్థలిపురం/నగరనిజం : వనస్థలిపురం పరిధి కమలానగర్ కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టలక్ష్మి దేవాలయం 22వ వార్షిక త్రయాహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ఫౌండర్, ట్రస్టీ కృష్ణలీల మాట్లాడుతూ..ఈ దేవాలయం నిర్మించి 22 సంవత్సరాలు పూర్తవుతున్నందున 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు 3 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గుడి ఏడు వారాల వెంకన్న స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ గరుడ ముద్ద తిన్న చాలామందికి సంతాన ప్రాప్తి కలిగిందని, ఇక్కడ ఏడు వారాలు 108 ప్రదక్షిణలు చేసిన వారందరి కోరికలు నెరవేరుతున్నాయని, అందువల్ల రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి విచ్చేస్తున్నారని కృష్ణ లీల తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి రోజైన శనివారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి, అష్టలక్ష్మి అమ్మవార్లకు పంచామృత అభిషేకం, హనుమత్ వాహన సేవ, మృత్సంగ్రహణం, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించామన్నారు మరియు రెండో రోజైన ఆదివారం నాడు గరుడ వాహన సేవ, విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ మహాలక్ష్మి యాగం, సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన.. చివరి రోజు సోమవారం శ్రీ దాసాంజనేయ స్వామి మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు పంచామృతాభిషేకం, సుదర్శన మూల మంత్ర హవనము, మహా పూర్ణాహుతి, చక్రస్నానం వంటి కార్యక్రమాలు ఉంటాయని కృష్ణలీల తెలిపారు. కావున భక్త మహాశయులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపను పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కృష్ణలీల కోరారు.




# అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు






వనస్థలిపురం/నగరనిజం :వనస్థలిపురం డివిజన్ పరిధి మారుతి నగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ సద్గురు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి ఊరేగింపు వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు క్రాంతి కిరణ్, ట్రెజరర్ డి.శ్రీనివాస్, మెంబర్లు ,వెంకట్ రెడ్డి,రవి కిరణ్ సింగ్, చిదంబరం, కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది

**తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్టానికి మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్.**
**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



అక్బర్ పేట మండలం, ఫిబ్రవరి, 1,(నగరనిజం): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి చూపడం దారుణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్న, తెలంగాణ ప్రజలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మొదటి నుండి వివక్ష చూపుతుంది అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. తెలంగాణకు అన్ని రంగాలలో కేంద్ర బడ్జెట్ అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం

**గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 1,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల చెందిన దాదాపు 36లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న 36మంది లబ్ధిదారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. మంజుల ప్రవీణ్, నెమటోరి కనకలక్ష్మి, రేఖ, సులేమాన్, స్వరూప, ఉప్పరి మల్లేష్, చిలకమ్మా, స్వప్న, రాములు, షబానా బేగం, సుష్మ, చీర్ల ఆంజనేయులు, మహిపాల్, నాగరాజు, జయ, సంజీవులు, స్వామి, బాదావత్ రాములు, స్రవంతి, కృష్ణారెడ్డి, మల్లేశం గౌడ్, సంతోష్, నక్కలపల్లి ఆంజనేయులు, సత్యనారాయణ, సీఎం రిలీఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. గత ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకున్న వారికి అదృష్ట మొత్తంలో మంజూరు చేసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసేదన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడంలో సైతం కోతలు విధిస్తుందన్నారు, లబ్ధిదారులకు తక్కువ మొత్తంలో మంజూరు చేయడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు, బయట అప్పుచేసి ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ మీద ఆధారపడిన ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము వారి వడ్డీలకు కూడా సరిపోవడంలేదని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. పేద ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి పక్షపాతం ఎందుకని ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకున్న వారికి గరిష్ట మొత్తంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాజ్ మీరా, మండల అధ్యక్షుడు బెండ మధు, వేలూరి వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రవీందర్, పంబాల శివ, కో ఆప్షన్ ఉమర్ నాయకులు, అహ్మద్, డానికి బిక్షపతి , ప్రతాప్ రెడ్డి తదితరులున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE